దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం.. గమనం...

## కొత్తగూడ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్పెషల్ అడ్మిషన్లకు మరో అవకాశం

**తొలి సమయం కొత్తగూడ 06 జూలై 2026**
ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రవేశాలు పొందాలనుకునే విద్యార్థులకు ప్రత్యేక అడ్మిషన్ల కోసం మరోసారి అవకాశం కల్పించారు. ఈ నెల 6వ తేదీ నుంచి 11వ తేదీ వరకు స్పెషల్ అడ్మిషన్ల ప్రక్రియ కొనసాగనున్నట్లు కళాశాల అధ్యాపకులు తెలిపారు.గతంలో దోస్త్ (ఋూూ) రిజిస్ట్రేషన్ చేయని విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని కొత్తగా నమోదు చేసుకోవచ్చు. అలాగే, ఇప్పటికే దోస్త్‌లో నమోదు చేసుకుని సీటు రాని విద్యార్థులు తమ పాత ఋూూ IDతో మళ్లీ వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకునే అవకాశం ఉంది.అడ్మిషన్‌కు అవసరమైన ధ్రువపత్రాలు:
6వ తరగతి నుంచి ఇంటర్ వరకు స్టడీ సర్టిఫికెట్లు
కుల ధ్రువీకరణ పత్రంతాజా ఆదాయ ధ్రువీకరణ పత్రం
ఎస్ఎస్‌సీ మెమోఇంటర్మీడియట్ మెమోటీసీ (ట్రాన్స్‌ఫర్




సర్టిఫికేట్)ఆధార్ కార్డు రెండు పాస్‌పోర్ట్ సైజు ఫొటోలుదోస్త్ దరఖాస్తు చేసిన సమయంలో ఉపయోగించిన మొబైల్ ఫోన్ అడ్మిషన్ ప్రక్రియను కొత్తగూడ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోనే నిర్వహిస్తారని, ఆసక్తి గల విద్యార్థులు ఈ చివరి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధ్యాపకులు విజ్ఞప్తి చేశారు. సంప్రదించవలసిన ఫోన్ నంబర్లు: 8332902297, 9908216979

సంపుటి: 3 | సంచిక : 212 | శుక్రవారం 07. 8. 2026 | ఎడిటర్ వేముల అయోధ్య రాములు | పేజీలు 4 | వెల: 5.00

# 15 నుంచి రేషన్ డిజిటల్ కార్డులు

**తొలి సమయం హైదరాబాద్**
రాష్ట్రవ్యాప్తంగా 1.05 కోట్ల కొత్తగా మంజూరైన లామినేటెడ్ ప్రజాపంపిణీ వ్యవస్థ రేషన్ కార్డులను ఈ నెల 15 స్వాతంత్ర్య దినోత్సవం నుంచి పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు నీటిపారుదల, ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రకటన విడుదల చేశారు. రేషన్ కార్డుల పంపిణీని ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్నదని తెలిపారు. కొత్తగా అర్హత పొందిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు చేరేలా ఈ కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు.
సంగారెడ్డిలో సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభిస్తుండగా.. అదే సమయంలో రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఏకకాలంలో పంపిణీ కార్యక్రమాలు నిర్వహించనున్నామని వెల్లడించారు. ప్రతీ నియోజకవర్గంలో ఆర్‌డీవో సమన్వయంతో జిల్లా యంత్రాంగం ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు. స్వాతంత్ర్య దినోత్సవ అధికారిక కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకుని మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు రేషన్ కార్డుల పంపిణీ చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. లబ్ధిదారుల జాబితాల ఖరారు నుంచి కార్డుల ముద్రణ, రవాణా, పంపిణీ కేంద్రాల ఏర్పాట్లు, ప్రజా సౌకర్యాలు, మీడియా ప్రచారం, ఫొటోగ్రఫీ, వీడియోగ్రఫీ వరకు అన్ని ఏర్పాట్లను సమగ్రంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

## ప్రధాని విదేశీ టూర్ల వ్యయం 550 కోట్లు.. వచ్చిన ఎఫ్‌డీఐలు 30 లక్షల కోట్లపైనే..

ప్రధాని మోదీ విదేశీ ప్రయాణాల ఖర్చులకు సంబంధించి విదేశాంగ శాఖ వివరాలు వెల్లడించింది. 2025లో మొత్తం 23 దేశాల్లో పర్యటించగా, ఇందుకోసం రూ.187 కోట్లు ఖర్చు అయినట్లు తెలిపింది. 2021 నుంచి విదేశీ ప్రయాణాల కోసం మొత్తంగా సుమారు రూ.550 కోట్లకుపైగా ఖర్చయ్యిందని, ఈ ఏడాదిలో ఇప్పటివరకు రూ.74 కోట్లు ఖర్చు అయినట్లు పేర్కొంది. ప్రధాని మోదీ 2021 నుంచి ఇప్పటివరకు ఏయే దేశాల్లో పర్యటించారు ఒక్కో దేశ పర్యటనకు అయిన ఖర్చు ఎంత? తదితర వివరాలపై రాజ్యసభలో సభ్యులు అడిగిన ప్రశ్నకు విదేశాంగశాఖ సహాయ మంత్రి పబిత్రా మార్గెరిటా లిఖితపూర్వక



సమాధానం ఇచ్చారు.

# అది ధర్నా నా!.. దౌర్జన్యమా..

- ప్రలోభాలకు లోనై నన్ను పదవి నుంచి తొలిగించారని
- డీసీఓ పైఆరోపణలు చేసిన మాజీ పీఏసీఎస్ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి
- అతని పై రైతుల వ్యతిరేకత పెరిగింది, రైతుల అవసరార్థం తాత్కాలికి చైర్మన్ నియామకం..
- అతని పదవి కాలం ముగిసింది, అదేవిధంగా రూల్స్ ప్రకారం చైర్మన్ కు రెవెన్యూ రికార్డుల్లో భూమిలేదు అని నిర్ధారణ అయ్యింది, కనుకే అర్హతలు ఉన్న సీనియర్ డైరెక్టర్ కు అవకాశం ఇచ్చాం.. అని వివరణ ఇచ్చిన డీసీఓ



**తొలి సమయం,మహబూబాబాద్ ప్రధాన ప్రతినిధి ఆగస్టు 6:**
ప్రత్యర్థుల ప్రలోభాలకు తలొగ్గి నన్ను పదవి నుంచి తొలగించిన డీసీఓ తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని బయ్యారం మండల మాజీ పీఏసీఎస్ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి డిమాండ్ చేశారు, జిల్లా కేంద్రం లోని కలెక్టరేట్ కార్యాలయం లో గల డీసీఓ కార్యాలయం లోని డీసీఓ ఛాంబర్ ముందు బయ్యారం మండల మాజీ పీఏసీఎస్ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి సొసైటీ లోని కొంతమంది రైతుల ఆధ్వర్యంలో ధర్నా చేశారు. కొద్దిసేపు డీసీఓ నిర్ణయానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడారు..




బయ్యారం రైతు సొసైటీ ఏజెన్సీ లో ఉన్నదన్నారు, రూల్స్ ప్రకారం సొసైటీలో సభ్యత్వం ఉంటే చాలునన్నారు. రెవెన్యూలో నాకు భూమి లేదు అనే కారణంతో నన్ను తొలగించడం అక్రమం అని నిప్పులు చెరిగారు.. డైరెక్టర్స్ గా కొనసాగుతున్న వేరొరికీ చైర్మన్ వైస్ చైర్మన్ గా అవకాశం ఇవ్వకుండా ఇష్టరీతిలో నియమించడం ఏమిటని ప్రశ్నించారు..

### డీసీఓ వివరణ...

మాజీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి పదవి కాలం ముగిసింది, అతన్ని కొనసాగించకుండా, రైతుల్లో వ్యతిరేకత పెరిగింది, అధికారులపై వత్తిడి ఉన్నది
రైతుల అవసరం కోసం వేరొక చైర్మన్ నియామకం అవసరం, అందుకే అన్ని అర్హతలు ఉన్న తాత్కాలిక చైర్మన్ ను నియమించడం జరిగింది.

### ధర్మానా!.. దౌర్జన్యమా...

ధర్నాలు,నిరసనలు అభిప్రాయాలు తెలియ జేయడానికి కలెక్టర్ కార్యాలయం ప్రధాన ద్వారం వెలుపల కార్యక్రమాలు చేయడం అనవాయితీ కానీ కలెక్టర్ కార్యాలయం లోనికి చొచ్చుకొని పోయి మారీ డీసీపీ ఛాంబర్ ముందు నినాదాలు చేయడం, వెంటనే డీసీఓ పోలీస్ సెక్యూరిటీ తీసుకోవడం మొత్తం ఎపిసోడ్ ను ధర్మానా దౌర్జన్యమా అనే దృశ్యాన్ని తీసేసింది అనే విమర్శలు వెల్లువెత్తాయి



# దిల్లీకి కప్పం కట్టే పరిస్థితి మళ్లీ వచ్చింది

- దిల్లీ పార్టీల చేతిలో రాష్ట్రం మళ్లీ తల్లడిల్లుతోంది
- బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- భౌగోళిక తెలంగాణ సాధించుకున్నాక కూడా సామంతుల్లా దిల్లీకి..
- నీరు పుష్కలంగా ఉన్నా కాళేశ్వరం, పాలమూరు పంపులను సీఎం రేవంత్‌రెడ్డి ఆన్ చేయడం లేదు
- నిధులు దిల్లీకి పంపడం తప్ప సీఎం చేస్తున్నది ఏమీ లేదు

**తొలి సమయం హైదరాబాద్**
దిల్లీ పార్టీల చేతిలో రాష్ట్రం మళ్లీ తల్లడిల్లుతోందని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. భౌగోళిక తెలంగాణ సాధించుకున్నాక కూడా సామంతుల్లా దిల్లీకి కప్పం కట్టే పరిస్థితి మళ్లీ వచ్చిందని విమర్శించారు. ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా తెలంగాణ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కేటీఆర్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నీరు పుష్కలంగా ఉన్నా కాళేశ్వరం, పాలమూరు పంపులను సీఎం రేవంత్‌రెడ్డి ఆన్ చేయడం లేదని విమర్శించారు. నిధులు దిల్లీకి పంపడం తప్ప సీఎం చేస్తున్నది ఏమీ లేదని ఆరోపించారు.

# దమ్ముంటే నా వీడియోలు, ఆడియోలు బయటపెట్టండి



- పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్
- మార్చి 2న తిరుచ్చి, జూన్ 1న శివమెగ్గలో పూజలు చేశాడో చెప్పాలి
- ఈ రాష్ట్రానికి ఎవరు శనో, ఎవరు దరిద్రమో ప్రజలు ఎన్నికల్లో తెల్చాలి
- లీగల్ నోటీసులకు భయపడమని ఏమైనా ఉంటే న్యాయ స్థానంలో కొట్లాడుతాం
- కమిటీకి అన్ని చెప్పాల్సిన అవసరం సీఎంకు లేదు
- కో ఆర్డినేషన్ కమిటీకి అన్ని చెప్పాల్సిన అవసరం ముఖ్యమంత్రికి లేదు
- దమ్ముంటే నా వీడియోలు బయట పెట్టాలి

# 'భవిష్యత్తు రాజకీయం ఎలా ఉంటుందో చెప్పలేం'..



- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు
- పొత్తు ధర్మాన్ని విస్మరించి తమను అవమానిస్తే గతంలో బీఆర్‌ఎస్‌కు పట్టిన గతే కాంగ్రెస్‌కు కూడా పడుతుంది
- "మేము పెద్దగా పదవులేమీ అడగడం లేదు.
- మేము ఎలాగైతే స్నేహధర్మం పాటిస్తున్నామో, కాంగ్రెస్ కూడా అలాగే నడుచుకోవాలని కోరుకుంటున్నాం"
- రాష్ట్రంలో బీజేపీ లాంటి మతోన్మాద పార్టీ అడుగుపెట్టకూడదు
- ఉద్దేశంతోనే గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతు ఇచ్చాం
- అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ పద్ధతిలో చాలా మార్పులు కనిపిస్తున్నయి

# ధాన్యం మిల్లింగ్‌లో రూ.500 కోట్ల అక్రమాలు



- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు
- 2023 నుంచి మిల్లర్లకు ఇచ్చిన ధాన్యం-వచ్చిన బియ్యం
- కస్టమ్ మిల్లింగ్ ధాన్యం ప్రభుత్వానికి రాలేదు
- ప్రభుత్వ ఖజానాకు భారీగా నష్టం జరిగిందని సమాచారం సమగ్ర వ్యవస్థ ఏర్పాటు చేయండి:
- పారదర్శకమైన, సమర్థవంతమైన, జవాబుదారీతనంతో కూడిన ధాన్యం

# ఉప్పొంగుతున్న కృష్ణమ్మ

- జూరాల ప్రాజెక్టుకు భారీగా వరద నీరు..
- తీర ప్రాంత ప్రజలకు అధికారుల హెచ్చరికలు
- సరిహద్దు కృష్ణ బ్రిడ్జి వద్ద ఆహ్లాదకర దృశ్యాలు



ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న ఎడతెరిపి లేని భారీ వర్షాల కారణంగా కృష్ణానది ఉప్పొంగి ప్రవహిస్తోంది. కర్ణాటక పరివాహక ప్రాంతాల నుంచి భారీగా ప్రవాహం రావడంతో కృష్ణా, భీమా నదుల్లో వరద ఉధృతి గణనీయంగా పెరిగింది. గుర్జాపూర్ బ్యారేజీ తో పాటు యాదగిరి జిల్లా భీమా నదిపై ఉన్న గుగ్గల్ బ్యారేజీలకు వరద నీరు పోటెత్తింది.



# నీట్‌లో పెన్, పేపర్ విధానానికి స్వస్తి

- జేఈఈ తరహాలో కంప్యూటర్ ఆధారిత విధానంలో పరీక్ష
- నందన్ నీలేకని నేతృత్వంలోని హైపవర్ టాస్క్‌ఫోర్స్ సిఫార్సుల మేరకు తుది నిర్ణయం
- నీట్-యూజీ నిర్వహణపై దాఖలైన పిటిషన్లపై విచారణ
- తదుపరి విచారణను ఈ నెల 19వ తేదీకి వాయిదా వేసింది..

# బట్టకాల్చి మీదేస్తే ఊరుకునేది లేదు..

- బీఆర్‌ఎస్ ముఖ్యనేత, మాజీ మంత్రి హరీశ్ రావు
- ఈ ఆధునిక యుగంలో కూడా రాష్ట్రంలో వర్షాలు కురవద్దంటూ తాను క్షుద్రపూజలు చేశానని కాంగ్రెస్ నేతలు తనపై నిందలు
- రాజకీయాల్లో విమర్శలకు కూడా ఓ హద్దంటూ ఉంటుంది
- ఏదిపడిదే అది బట్టకాల్చి మీదేస్తే తాను ఊరుకునే రకం కాదు
- ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపినందుకే..
- కాంగ్రెస్ నేతలపై క్రిమినల్ సూట్, పరువు నష్టం కేసును వేయబోతున్నా..
- మెయిన్ లీగల్ యాక్షన్‌కు ఇంకా 30 రోజుల టైమ్ ఉంది
- కాంగ్రెస్ పార్టీ తప్పిదాలు, స్కాములను ఎత్తిచూపుతున్న నేపథ్యంలోనే రాజకీయంగా ఎదుర్కోలేక తనపై బురదజల్లేందుకు, డైవర్షన్
- పాలిటిక్స్ కాంగ్రెస్ నేతలు పాల్పడుతున్నారని ఫైర్



## వీధి పోరాటాలు చేసే స్థాయిలో మేము లేము.

### ప్రజలు హోదా కల్పించింది.

**తొలి సమయం, వనపర్తి , ఆగస్టు 06**



ప్రజలకు సేవ చేయడానికి.ఎవరి పేరు చెప్పకుండానే,అవినీతిపరుల గురించి మాట్లాడితే నీకెందుకు కోపం.ఏ అవినీతి చేశావో ప్రజలకు చెప్పి అప్పుడు రా తేల్చుకుందాం.తాటాకు చప్పుళ్ళకు అఖిలపక్ష ఐక్యవేదిక బెదరదు. పెద్దలు చెప్పినట్లు చదువు విజ్ఞానం ఇస్తుందట. అవినీతి ఆవేశాన్ని నేర్పుతుందట అవినీతిపరులంతా ఏకమై ఒకడిని నా మీదికి పంపితే మేము బంతిలా మారి ఇంకొన్ని అవినీతి అక్రమాలను బయట పెడతాం తప్ప బెదిరేది లేదు. ఓరి తెలివి లేని దద్దమ్మా నేను నీతో ఎప్పుడూ మాట్లాడలే? నిన్ను డైరెక్టుగా ఎప్పుడు ఏమి అనలే? మరి నా మీదికి ఎందుకు వచ్చావు.నీకు ఓటు వేసిన ప్రజలకు చెప్తావా? లేదా వనపర్తి ప్రజలకు చెప్తావా? చేతకాకపోతే నాకన్నా చెప్పు.అంతేగాని మనం పుట్టిన తల్లులను తిట్టడం తగదు. తిట్టిన వాడికి పరిజ్ఞానం లేదని రుజువు అవుతుంది. అలాంటి వారికి ఓట్లు వేసిన ప్రజలు బాధపడతారు. ఇంత జరిగినా నేను నా వాళ్ళు ఊరుకున్నారూ అంటే దాని అర్థం ఎవరో చెప్పిన దానికి నీవు ఆవేశపడితే, మేము అఖిలపక్ష ఐక్యవేదిక పోరాటాలు ఆపడానికి సిద్ధంగా లేమనీ అర్థం.నాకు కూడా అర్థం కానిది ఏమంటే నీకు కోపం రావడానికి నేను ఏం చేశానని. ఎందుకు నా దగ్గరికి వచ్చావు? ఇందులో నీవు ఉన్నావా 1.ఈమధ్య కౌన్సిలర్లకు మున్సిపల్ చట్టాలపై అవగాహన కల్పించండి అని కమీషనర్ గారికి వినతి పత్రం ఇవ్వడం.2 . గుట్టలను రక్షించండి అని చెప్పడమా?

3.ఇందిరమ్మ ఇళ్లపై కొందరు డబ్బులు వసూలు చేశారని చెప్పడమా? 4. లేక వనపర్తి లో జరుగుతున్న అవినీతిపై పోరాడుతున్న మేము

నీవు ఉన్న అవినీతి ప్రశ్నించి నట్లున్నాం అందులో ఏదో ఉన్నట్లుంది. అది మార్చుకో మేం మీ దగ్గరకు రాము.

ఇప్పటివరకు ఎవరిని వేలు పెట్టి మేము చూపలే? ఎవరి పేరు కూడా మేము చెప్పలేదు. కానీ మీ అంతట మీరే ఇలా బయటపడుతున్నారు ఇప్పటికీ మీ పేరు చెప్తలేను గౌరవప్రదంగా ఉంటారా? లేక వీధి పోరాటాలకు వస్తారా? తేల్చుకోండి.మమ్మల్ని కొట్టినా? చంపినా మేము భయపడేది లేదు.పోరాటం ఆపేది లేదు.డా" సతీష్ యాదవ్ అఖిలపక్ష ఐక్యవేదిక వనపర్తి జిల్లా అధ్యక్షుడు.

## గద్దర్, జయశంకర్ చిత్రపటాలకు ఘన నివాళులు




**తొలి సమయం; కేసముద్రం/ (మహబూబాబాద్), ఆగస్టు 6;**
శ్రీ వివేకవర్ధిని హైస్కూల్లో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్, తెలంగాణ యుద్ధనౌక, ప్రజాకవి గద్దర్ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ మాట్లాడుతూ...ప్రొఫెసర్ జయశంకర్ సేవలు అమూల్యం అని ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ జీవితాంతం పోరాడారని కొనియాడారు. తెలంగాణ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాలను శాస్త్రీయంగా విశ్లేషించి,ప్రత్యేక రాష్ట్ర అవసరాన్ని బలంగా చాటిచెప్పిన గొప్ప మేధావి అని పేర్కొన్నారు. ఆయన ఆలోచనలు, సిద్ధాంతాలే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి బలమైన పునాదులుగా నిలిచాయని వివరించారు.?ప్రజా చైతన్యానికి ప్రతీక గద్దర్, ప్రజాకవి గద్దర్ తన పాటలతో, సాహిత్యంతో సామాన్య ప్రజల్లో ఉద్యమ చైతన్యం నింపారని అన్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం, సామాజిక న్యాయం కోసం జీవితాన్ని అంకితం చేసిన గొప్ప ప్రజా కళాకారుడని పవిత్రంగా గుర్తుచేసుకున్నారు.ఆయన పాటలు ఉద్యమానికి ఊపిరిపోసి ప్రజల్లో ఆత్మగౌరవాన్ని పెంపొందించాయని చెప్పారు. విద్యార్థులు ఈ మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకుని క్రమశిక్షణ, సామాజిక బాధ్యత, దేశభక్తి వంటి మంచి విలువలను అలవర్చుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ నగర్ లో వైభవంగా 'తీజ్' వేడుకలు



**తొలి సమయం; కేసముద్రం/ (మహబూబాబాద్), ఆగస్టు 6:**
కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రంలోని 16 వ వార్డు ఎన్టీఆర్ నగర్ కాలనీలో గురువారం తీజ్ పండుగ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి.గిరిజనుల సంస్కృతి,సంప్రదాయాలకు నిలువుటద్దంగా నిలిచే ఈ ఉత్సవాల్లో కాలనీ మహిళలు,యువతులు ఉత్సాహంగా పాల్గొన్నారు.?ఈ కార్యక్రమానికి మహబూబాబాద్ జిల్లా అధికార ప్రతినిధి అంబటి మహేందర్ రెడ్డి,కేసముద్రం మున్సిపాలిటీ కౌన్సిలర్ 16 వార్డ్ వల్లందాస్ ఉమా రవి,12వ వార్డు కౌన్సిలర్ వీరేష్ యాదవ్,ముఖ్య అతిథులుగా హాజరై, ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గిరిజనుల సంస్కృతి,సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. భక్తిశ్రద్ధలతో జరుపుకునే ఈ బోనాలు తీజ్ పండుగ ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు నింపాలని ఆకాంక్షించారు.ఈ వేడుకల్లో నాయకులు కనుకుల రాంబాబు,శ్రీరామ్ కిరణ్,కళ్లెం శ్రీనివాస్ రెడ్డి,శ్రీనివాస్, అజ్మీర్ దీప్లా,అజ్మీర రమేష్,భానోత్ కిషన్,చిట్ట సంపత్, అజ్మీరా రాజు, లతో పాటు కాలనీపెద్దలు, మహిళలు,యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీజ్ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు.

## తండ్రి జ్ఞాపకార్థం నిరుపేదలకు అల్పాహారం పంపిణీ.



**తొలి సమయం, ఇల్లందుఆగస్టు, 06:**
కట్టా వెంకటరమణ చారి జ్ఞాపకార్థం ఆయన కుమారుడు, ఇల్లందు నివాసి కట్టా భాస్కరాచారి గురువారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో నిరుపేదలు, రోగుల సహాయకులు, అవసరమైన వారికి అల్పాహారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కట్టా భాస్కరాచారి మాట్లాడుతూ, తండ్రి స్మారకార్థం ప్రతి ఏడాది సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ తమకు చేతనైన మేరకు సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని స్థానికులు అభినందిస్తూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో రవి, హరిప్రసాద్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## కష్టజీవుల ద్రోహి బిజెపి. గద్దె దించేందుకు పోరాడాలి: సిపిఐ

**తొలి సమయం, వనపర్తి, ఆగస్టు 06**
కష్టజీవుల ద్రోహి బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం అని గద్దె దించేందుకు ఐక్యంగా పోరాడాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి, సిపిఐ వనపర్తి నియోజకవర్గ కార్యదర్శి రమేష్, ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి వంక గోపాల్ పిలుపునిచ్చారు. సిపిఐ కేంద్ర కమిటీ పిలుపుమేరకు బిజెపి నరేంద్ర మోడీ ప్రజా వ్యతిరేక విధానాలు, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పానగల్ మండలం తెల్లరాల్లపల్లి, కేతేపల్లి, వెంగలాయిపల్లి, బండపల్లి, బహదూర్ గూడెం చౌరస్తాల మీదుగా పాన్గల్ కు సుమారు పది కిలోమీటర్లు పాదయాత్ర చేశారు. పాదయాత్రను సీపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు, ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షుడు, కేతేపల్లి మాజీ సర్పంచ్ కళావతమ్మ ఎర్రజెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా నేతలు తెల్ల రాళ్లపల్లి, కేతేపల్లి, పానగల్ బస్టాండ్ లో మాట్లాడుతూ.. నరేంద్ర మోడీ రైతులు, కూలీలు, కార్మికులు, నిరుద్యోగులు, మహిళలు, ఉద్యోగులు అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారన్నారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని యువతను, ప్రతి రైతు ఖాతాలో రూ. 15 లక్షలు వేస్తామని రైతులను, ధరలు తగ్గిస్తామని సామాన్యులను, ఉపాధి కల్పిస్తామని కూలీలను మోసం చేశారన్నారు. 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడలుగా చేసి కార్మికుల హక్కులను




కాలరాచారన్నారు. అమెరికాతో స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందం చేసుకోవడంతో వారితో పోటీపడి మార్కెట్లో ఉత్పత్తులను అమ్మ లేక ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. సామాన్యుల కష్టాన్ని దోచి సంపన్నులకు పెట్టే పాలన సాగిస్తున్నారని చరమగీతం ఫలితాలు అన్నారు. సంపన్నులు దోపిడీకి వ్యతిరేకంగా రైతులు కార్మికులు అన్ని వర్గాలకు అండగా పోరాడుతుందని కార్మికరాజ్యం వచ్చేదాకా పోరాటం కొనసాగిస్తుందన్నారు. మతం, అయోధ్య పేరుతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిందని, రామ మందిరం నిధులు దోచుకున్న నరేంద్ర మోడీ మాట్లాడటం లేదన్నారు. మతంపై దేవునిపై బిజెపికి నమ్మకం లేదని అధికార ఒక్కటే వారి పరమావదని విమర్శించారు. దేశంలో సి జె పి పేరుతో యువత తిరగబడితే నరేంద్ర మోడీ తోకముడిచారని,శ్రమజీవులు తిరగబడితే బీజేపీ అధికారం మోసపు పాలన, సంపన్నులకు అనుకూల పాలన అంతమవుతుందన్నారు. పాదయాత్రల ప్రధాన డిమాండ్ అధిక ధరలు తగ్గింపు, యువతకు ఉద్యోగాలు, పంటల మద్దతు ధరకు చట్టబద్ధత, దళితులు ఆదివాసులపై దాడులు ఆపటం, మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలు చేయటం, బ్యాలెట్ పద్ధతిన ఎన్నికలు ప్రధాన డిమాండ్ తో పాదయాత్ర ఈనెల 6 నుంచి 14 వరకు జరుగుతుందని అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళావతమ్మ, సిపిఐ వనపర్తి నియోజకవర్గం కార్యదర్శి రమేష్, ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాల్, పానగల్ మండల కార్యదర్శి డంగు కుర్మయ్య, కేతేపల్లి ఉప సర్పంచ్ కృష్ణవేణి, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి సంతోష్, సిపిఐ మాజీ మండల కార్యదర్శి శివకుమార్, తెల్ల రాళ్లపల్లి మాజీ ఉపసర్పంచ్ బాలస్వామి, చెన్నమ్మవార్డు సభ్యులు కురుమమ్మ, డంగు లక్ష్మి, మాజీ వార్డు సభ్యుడు పెంటయ్య, తెల్లర్లపల్లి, కేతేపల్లి, బొల్లారం, వెంగళాయిపల్లి సిపిఐ గ్రామ కార్యదర్శిసహదేవుడు,కాకం చిన్న నారాయణ, మల్లెపు బాలస్వామి, చల్మారెడ్డి, చిన్న ఎల్లయ్య, బయ్య కురుమయ్య,రామాంజనేయులు, మల్లేష్, భరత్, ఎస్ రాముడు, పరశురాముడు, మేస్త్రి రాముడు, తెలుగు లక్ష్మి, దేవమ్మ,వెంకటయ్య,తదితరులు పాల్గొన్నారు.

## అంతరించిపోతున్న కులవృత్తులను ప్రభుత్వాలు ప్రోత్సహించాలి

**తొలి సమయం, వనపర్తి, ఆగస్టు 06**
రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దయానంద్ కుమ్మర కులస్తులకు రాజకీయ అవకాశాలు కల్పించాలి.రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఏడుకొండల వెంకటేశ్వర్లు మట్టి పాత్రలు వాడుదాం ఆరోగ్యాన్ని కాపాడుకుందాం జిల్లా అధ్యక్షులు సూగుర్ రాములు గురువారం రోజు కుమ్మర శాలివాహన సంఘం ఘనపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో కుమ్మర్ల ఐక్యత కార్యక్రమం పద్మశాలి ఫంక్షన్ హాల్లో మండల అధ్యక్షులు కుమ్మరి శ్రీను అధ్యక్షతన నిర్వహించారు, ముందుగా ఈదమ్మ గుడి నుండి పూజా కార్యక్రమం నిర్వహించి అక్కడి నుంచి పద్మశాలి ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీ నిర్వహించి సభను నిర్వహించారు.ఈ సభకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఏడుకొండల వెంకటేశం గారు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దయానంద్ , జిల్లా అధ్యక్షులు సూగూరు రాములు మాట్లాడుతూ,,, సమాజంలో తరతరాలుగా మట్టిలో కళాత్మక పాత్రలు, రంజన్లు, ప్రమిదలు, కుండలు తయారు చేస్తూ పర్యావరణహితమైన సేవలు అందిస్తూ ఉన్నాం, నేడు ప్లాస్టిక్ స్టీల్ వస్తువులు ప్రవాహం అధికంగా ఉందని వీటిని వాడడం వల్ల క్యాన్సర్ షుగర్ బిపి వస్తుందని అన్నారు వీటిని వాడకం నిషేధించి ప్రకృతిలో కుమ్మరి చేతి నుండి చేసిన కుండలను వాడడం వల్ల సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటామని మానవ మనుగడ అంతరించిపోకుండా కాపాడుకోవచ్చని అన్నారు, చెరువులపై ఆంక్షలు తీసుకురావడం వల్ల, వందలాది కుమ్మర కుటుంబాలు ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టు ఆడుతున్నాయని అన్నారు, తెలంగాణలోని చెరువులు, మిషన్ కాకతీయ కింద పూడిక తీసిన కుంటల నుండి కుమ్మర వృత్తిదారులకు ఉచితంగా బంకమట్టిని తొవ్వుకొని రవాణా చేసుకునేందుకు స్పష్టమైన ఉత్తర్వులు




ఇవ్వాలని డిమాండ్ చేశారు, మైనింగ్ పోలీస్ మరియు రెవిన్యూ శాఖల వేధింపుల తక్షణమే ఆపాలని డిమాండ్ చేశారు, కుమ్మరకు ఎలక్ట్రిక్ సారీలు ఇవ్వాలని డిమాండ్ చేశారు, కుమ్మర ఫెడరేషన్, కార్పొరేషన్కు ప్రతి ఏటా 500 కోట్ల బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు, ప్రతి కుమ్మరికి రెండు లక్షల నుండి 5 లక్షల వరకు ఉపాధి రుణాలు అందించాలని డిమాండ్ చేశారు, చేతి వృత్తులను ప్రోత్సహించే దిశగా కుమ్మరవృత్తిని ఉపాధి గృహ పరిశ్రమగా గుర్తించి తయారు మరియు బట్టిలకు నెలకు 300 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేయాలని అన్నారు, 50 సంవత్సరాలు దాటిన వారికి 5000 పింఛన్ సదుపాయం కల్పించాలని, వృత్తిరీత్యా ప్రమాదాలు జరుగుతే 10 లక్షల బీమా సౌకర్యం కల్పించాలని కోరారు, కుమ్మరు తయారుచేసిన కుండలు అమ్ముకోవడం కోసం బస్టాండు, చౌరస్తాల దగ్గర షాపులు కేటాయించాలని డిమాండ్ చేశారు, కుమ్మర కులస్తులకు రాజకీయంగా అన్ని రాజకీయ పార్టీల అవకాశాలు కల్పించాలని రాజకీయ పార్టీలను డిమాండ్ చేశారు, రానున్న కాలంలో కుమ్మర్ల అందరినీ ఐక్యం చేసి ప్రభుత్వాలు నుండి వచ్చే ఫలాలు అందె వరకు నిరంతరం ఉద్యమిస్తామని అన్నారు, జిల్లాలో ఉన్న



కుమ్మరులు అందరు కూడా ఐక్యమత్యంతో ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో, ఉమ్మడి జిల్లా కుమ్మర సంఘం నాయకులు, శంకరయ్య,రామచంద్రయ్య, శ్రీను, నాగేష్, రఘు, వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి సుగురు రాములు, జిల్లా గౌరవ అధ్యక్షులు, సూర్య వెంకటస్వామి, జిల్లా కోశాధికారి శ్రీనివాసులు, మాజీ జిల్లా అధ్యక్షులు బొడ్డుపల్లి పరశురాములు, యువజన సంఘం మాజీ జిల్లా అధ్యక్షులు సూర్యవంశం గిరి, మహిళా సంఘం నాయకురాలు, లక్ష్మి, భవ్య, గీతాంజలి, లక్ష్మి, పుష్పలత, జిల్లా ఉపాధ్యక్షులు, జిల్లా సహాయ కార్యదర్శిలు, జిల్లా కమిటీ సభ్యులు, జిల్లా యువజన సంఘం నాయకులు,

## బాధిత కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**తొలి సమయం - తొర్రూరు, ఆగస్టు 06;**
పాలకుర్తి నియోజకవర్గంలో ఇటీవల చోటుచేసుకున్న పలు విషాద ఘటనల నేపథ్యంలో స్థానిక శాసనసభ్యురాలు శ్రీమతి మామిడాల యశస్విని రెడ్డి గురువారం తొర్రూరు మండలం, పట్టణంలోని పలు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల కుటుంబాలను పరామర్శించారు.తొర్రూరు మండలం చర్లపాలెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ధర్మారపు మహేందర్ తల్లిదండ్రులు కొద్ది రోజుల వ్యవధిలో మృతి చెందడంతో వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అదే గ్రామంలో రోడ్డు ప్రమాదంలో గాయపడిన ధర్మారపు వెంకన్న ని కలిసి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.అనంతరం చికటాయపాలెం గ్రామంలో ఓరిగంటి రుక్కమ్మ మృతి పట్ల సంతాపం తెలియజేస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.తొర్రూరు పట్టణంలోని బిరప్పనగర్కు చెందిన వై.వాసి పరంకుశం యశ్వంత్, టీచర్స్ కాలనీలోని కాంగ్రెస్ మహిళా నాయకురాలు హరిత కుటుంబ సభ్యులను కూడా ఎమ్మెల్యే పరామర్శించారు.ఈ



సందర్భంగా బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఈ కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీ మీకు అండగా ఉంటుంది అని భరోసా ఇచ్చారు. మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## పెద్దగాని సోమన్న కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**తొలి సమయం - తొర్రూరు, ఆగస్టు 06;**
కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్దగాని సోమన్న తల్లి, ఆరో వార్డు కౌన్సిలర్ పెద్దగాని కళావతి అత్తమ్మ గురువారం కన్నుమూసినట్లు తెలుసుకున్న పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మృతురాలి పార్థివదేహానికి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అనంతరం పెద్దగాని సోమన్న, కౌన్సిలర్ కళావతి మరియు కుటుంబ సభ్యులను ఓదార్చి, ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు.మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది అని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొని మృతురాలికి నివాళులర్పించారు.



## ఇల్లందులో తుడుం దెబ్బ 30వ ఆవిర్భావ దినోత్సవం

### తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడు , వట్టం కన్నయ్య.

**తొలి సమయం, ఇల్లందు;ఆగస్టు, 06:**
తుడుం దెబ్బ 30వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇల్లందు మండలం 21 ఫీట్ తిలక్నగర్లో గ్రామ కమిటీ ఆధ్వర్యంలో గురువారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వట్టం కన్నయ్య జెండా ఆవిష్కరించారు.1996 ఆగస్టు 6న తుడుం దెబ్బ సంస్థ ఆవిర్భవించి 30 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జాతీయ, రాష్ట్ర కమిటీల పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా గ్రామ, మండల, జిల్లా స్థాయిలో వేడుకలు నిర్వహిస్తున్నట్లు నాయకులు తెలిపారు.కార్యక్రమంలో మండల కార్యదర్శి పూనేమ్ వెంకటేష్, పొడుగు నారాయణ, మోకాళ్ల శేఖర్, ఎట్టి వెంకటరమణ, పాయం జగన్నాథం, పూనేమ్ రవి, కారం లక్ష్మీనారాయణ, పూనేమ్ సాగర్, వట్టం రవి, సనప సన్ని తదితర గ్రామ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



దిన పత్రిక
తొలి సమయం
వాస్తవమే గమ్యం! గమనం!!



## దేశభక్తి ఉన్న పౌరులను తయారు చేయడమే లక్ష్యం

**లిటిల్ ఫ్లవర్ సోల్జర్స్ టీమ్ ను ప్రారంభించిన...ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**





**తొలి సమయం - తొర్రూరు, ఆగస్టు 06,**
చదువుతో పాటు విలువలు, క్రమశిక్షణ, దేశసేవా భావాన్ని విద్యార్థుల్లో పెంపొందించేందుకు తొర్రూరు లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ లో "లిటిల్ ఫ్లవర్ సోల్జర్స్ టీమ్" ను గురువారం ఘనంగా ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పాలకుర్తి శాసనసభ్యురాలు శ్రీమతి మామిడాల యశస్విని రెడ్డి సోల్జర్స్ టీమ్ బ్యానర్ ను ఆవిష్కరించారు.అనంతరం వారు మాట్లాడుతూ...విద్యార్థులు కేవలం మార్కులు తెచ్చుకుంటే సరిపోదు. మంచి పౌరులుగా, దేశభక్తులుగా, సమాజానికి ఉపయోగపడే వారిగా ఎదగాలి. ఈ సోల్జర్స్ టీమ్ ద్వారా పిల్లల్లో నాయకత్వం, సేవాభావం, క్రమశిక్షణ అలవడుతుంది అని అన్నారు. అదేవిధంగా పాఠశాల యాజమాన్యం చేపట్టిన ఈ చొరవను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తూనం శ్రవణ్ కుమార్, వైస్ చైర్మన్ సోమా రజిని రాజశేఖర్, స్కూల్ కరస్పాండెంట్, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జయశంకర్‌కు బీఆర్ఎస్ ఘన నివాళి




**తొలి సమయం, ఇల్లందు;ఆగస్టు, 06:**
తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి సందర్భంగా ఇల్లందు బీఆర్ఎస్ నియోజకవర్గ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌చార్జి బానోత్ హరిప్రియ నాయక్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా సీనియర్ నాయకుడు సిలివేరి సత్యనారాయణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముల్కీ ఉద్యమం నుంచి తొలి, మలిదశ తెలంగాణ ఉద్యమాల వరకు జయశంకర్ సార్ కీలక పాత్ర పోషించి తెలంగాణ భావజాల వ్యాప్తికి విశేష కృషి చేశారని కొనియాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జీవితాంతం నిస్వార్థంగా పనిచేసిన మహనీయుడిగా ఆయన నిలిచిపోయారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సమితి ఏర్పాటు సమయంలో కేసీఆర్‌కు మార్గదర్శకుడిగా నిలిచిన జయశంకర్ సార్ సేవలను స్మరించారు.కార్యక్రమంలో దాస్యం ప్రమోద్, హరిగోపాల్ శర్మ, కడగండ్ల నారాయణమ్మ, పాబోలు కిరణ్, షేక్ పాషా, మహమ్మద్ పాషా, గిన్నారపు రాజేష్, సత్తాల హరికృష్ణ, ఎస్కే చాంద్ పాషా, బిపిన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఇల్లందులో ఘనంగా నిర్వహిద్దాం.

**రమణాల లక్ష్మయ్య.**




**తొలి సమయం, ఇల్లందు;ఆగస్టు, 06:**
ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఆగస్టు 9న ఇల్లందులో ఘనంగా నిర్వహించాలని తుడుం దెబ్బ జాతీయ ప్రధాన కార్యదర్శి రమణాల లక్ష్మయ్య పిలుపునిచ్చారు. తుడుం దెబ్బ 30వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఇల్లందు బస్టాండ్‌లోని కొమరం భీమ్ విగ్రహం వద్ద జెండావిష్కరణ, పూలమాలలర్పణ అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.1996 ఆగస్టు 6న స్థాపించబడిన తుడుం దెబ్బ సంస్థ గత 30 ఏళ్లుగా ఆదివాసీల హక్కులు, సంస్కృతి, భూములు, అటవీ హక్కులు, 1/70 చట్టం, పేసా చట్టం, అటవీ హక్కుల గుర్తింపు చట్టం-2006 అమలు కోసం రాజ్యాంగబద్ధంగా పోరాడుతోందన్నారు. ఆదివాసీల ఐక్యత, స్వయం పరిపాలన, సామాజిక న్యాయం సాధన సంస్థ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.ఆగస్టు 9న ఇల్లందు వ్యవసాయ మార్కెట్ నుంచి కొత్త బస్టాండ్‌లోని కొమరం భీమ్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించి, అనంతరం తుడుం దెబ్బ, ఆధార్ సొసైటీ ఆధ్వర్యంలో సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ ప్రజలు, ఉద్యోగులు, విద్యార్థులు, మహిళలు, వివిధ సంఘాల ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వట్టం కన్నయ్య, మెట్ల పాపయ్య, బుగ్గ రామనాథం, వజ్జా ముత్తయ్య, దుర్గారపు వీరభద్రం, జోగా గోవర్ధన్, కుంజ కృష్ణ, సువర్ణపాక నరసయ్య, పాయం బాబు, పాయం నారాయణ, ఈసం కృష్ణ, వట్టం నాగేందర్, పూనేమ్ వెంకటేష్, కల్తీ వీరభద్రం, ఎదలపెల్లి ఎర్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 92వ జయంతి వేడుకలు

**తొలి మహబూబాబాద్ ఆగస్టు 6**


ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఆశయాలను భావితరాలకు చాటాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ పిలుపునిచ్చారు. గురువారం, జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 92వ జయంతి వేడుకల్లో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని, జయశంకర్ చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన గావించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం, ప్రత్యేక సిద్ధాంతకర్తగా మేధావి ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ఆశయాలు, సిద్ధాంతాలు, భావజాలం నేటి యువతరానికి, రాబోయే తరాలకు ఎంతో స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిని నాగలక్ష్మి, జిల్లా అధికారులు డాక్టర్ కిరణ్ కుమార్, విజయ్ చంద్ర, శ్రీనివాసరావు, శ్రీమన్నారాయణ రెడ్డి, మరియన్నా, జ్యోతి, విజయ నిర్మల, విజయ, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, కలెక్టరేట్ మరియు బిసి సంక్షేమ శాఖ సిబ్బంది పాల్గొన్నారు

## 12వ వార్డులో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

- అక్షరాభ్యాసం, దుస్తులు--పలకల పంపిణీ.
- తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన.





**తొలి సమయం, ఇల్లందు;ఆగస్టు, 06:**
జాతీయ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ఇల్లందు పట్టణంలోని 12వ వార్డు హమాలి బస్తీ అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. 12వ వార్డు కౌన్సిలర్ రంప రమ్య ఆధ్వర్యంలో చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించి, దుస్తులు, పలకలు పంపిణీ చేశారు. అనంతరం గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల తల్లులకు తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ రంప రమ్య మాట్లాడుతూ, పుట్టిన శిశువుకు తల్లిపాలు అత్యుత్తమ ఆహారమని తెలిపారు. శిశువు జన్మించిన మొదటి గంటలోనే తల్లిపాలు ఇవ్వడం అత్యంత అవసరమని, తొలి ఆరు నెలల పాటు తల్లిపాలు మాత్రమే అందించాలని సూచించారు. తల్లిపాల్లో శిశువు ఎదుగుదలకు అవసరమైన అన్ని పోషకాలు సమృద్ధిగా ఉంటాయని, అవి రోగనిరోధక శక్తిని పెంచి అనేక అంటువ్యాధులు, ఇన్‌ఫెక్షన్ల నుంచి చిన్నారిని రక్షిస్తాయని వివరించారు. తల్లిపాలు ఇవ్వడం వల్ల శిశువు ఆరోగ్యంతో పాటు తల్లి ఆరోగ్యానికీ అనేక ప్రయోజనాలు కలుగుతాయని చెప్పారు. ప్రతి తల్లి తన బిడ్డకు తప్పనిసరిగా తల్లిపాలు అందించి ఆరోగ్యవంతమైన భవిష్యత్తుకు బాటలు వేయాలని పిలుపునిచ్చారు. పిల్లలలో విద్యపై ఆసక్తి పెంపొందించేందుకు అక్షరాభ్యాసం నిర్వహించడం ఆనందదాయకమని, వారి చదువుకు ప్రోత్సాహంగా దుస్తులు, పలకలు అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ మల్లికాంబ, ఆయా సుభద్ర, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగగా, తల్లిపాల ప్రాముఖ్యతపై మహిళలు అవగాహన పెంపొందించుకోవాలని నిర్వాహకులు సూచించారు.

## ఆచార్య జయశంకర్‌కు ఘన నివాళి

**మరిపెడ మున్సిపల్ కార్యాలయంలో జయంతి వేడుకలు**
**తొలి సమయంమహబూబాబాద్/మరిపెడ ఆగస్టు 6**



మహబూబాబాద్ జిల్లా మరిపెడ పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో గురువారం తెలంగాణ జాతిపిత ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నరేష్ రెడ్డితో కలిసి ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆచార్య జయశంకర్ చేసిన త్యాగాలు, సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు తిరుపతి నాయక్, పానుగోతు రాములు, మెరుగు రాము, కాంతమ్మ--కరణ్ సింగ్, నీలా లచ్చిరామ్, గంట్ల గౌతమ్ రెడ్డి, జాటోతు సురేష్, జియా రమేష్, కో-ఆప్షన్ సభ్యులు గుండగాని వెంకన్న, షేక్ అజీజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అలువాల ఉపేందర్ ప్రజాపతి, గంధసిరి భిక్షపతి తదితరులు పాల్గొని ఆచార్య జయశంకర్‌కు నివాళు లర్పించారు.

## వైవిధ్య పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలి

- ప్రభుత్వం నిషేధించిన పురుగుమందుల విక్రయాలకు దూరంగా ఉండాలి
- ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి

**తొలి సమయంమహబూబాబాద్/సీరోలు ఆగస్టు 6**



మహబూబాబాద్ జిల్లా సీరోలు మండలం కాంపల్లి రైతు వేదికలో ఎరువులు, పురుగుమందుల (ఫెర్టిలైజర్స్, పెస్టిసైడ్స్) వ్యాపారుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ, వ్యవసాయంలో వైవిధ్యంతో కూడిన పంటల సాగు వైపు రైతులను చైతన్యవంతం చేయడంలో ఎరువులు, పురుగుమందుల దుకాణాల యజమానులు కీలక పాత్ర పోషించాలని అన్నారు.ప్రభుత్వం నిషేధించిన పురుగుమందులను ఎట్టి పరిస్థితుల్లోనూ విక్రయించరాదని, ఇందుకు ప్రతి వ్యాపారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొనే అవకాశాలు ఉన్నందున రైతులు నష్టపోకుండా కూరగాయలు, నూనెగింజలు, పప్పుధాన్యాలు వంటి ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రోత్సహించాలని కోరారు. అలాగే ప్రభుత్వం సూచించిన ఏడు రకాల వరి సన్నాలను సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించాలని, నానో డీఏపీ, నానో యూరియా వినియోగంపై విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఛాయారాజ్, ఏఈఓ భరత్, ఎరువులు, పురుగుమందుల వ్యాపారులు సుస్మన్ రెడ్డి, బద్రు, వీరన్న, దేవేందర్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆచార్య జయశంకర్ జయంతి సందర్భంగా ఘన నివాళులు

**మరిపెడ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జయంతి వేడుకలు**
**తొలి సమయంమహబూబాబాద్/మరిపెడ ఆగస్టు 6ట**



మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ బి. వేణుగోపాల్ రెడ్డి ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆచార్య జయశంకర్ చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన ఆశయాలు భావితరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన చూపిన బాటలో నడుస్తూ సమాజాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ గోపి, సౌజన్య, ఏపీఓ రమేష్, ఆపరేటర్లు ఉమా, చైతన్య, ప్రశాంత్, ఉమేష్, టీఏలు రాజేష్, రమేష్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొని ఆచార్య జయశంకర్‌కు ఘన నివాళులర్పించారు

## విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ

**కందికొండ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ**
**తొలి సమయం మహబూబాబాద్ /కురవి ఆగస్టు 6**



మహబూబాబాద్ జిల్లా కురవి మండలం కందికొండ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు విద్యా ప్రోత్సాహకంగా పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు తదితర విద్యా సామగ్రిని బండి శంకరయ్య మనవడు బండి సౌరవ్ అందజేశారు. విద్యార్థులు చదువులో మరింత ప్రతిభ కనబర్చాలని ఆకాంక్షిస్తూ ఈ విద్యా సామగ్రిని పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాగార్జున, మాజీ సర్పంచ్, గ్రామ కార్యదర్శి ఎం. నరేష్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు సైదులు, ప్రధానోపాధ్యాయుడు రామకృష్ణ, ప్రస్తుత ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు గోవర్ధన్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, సమాజంలోని దాతలు విద్యార్థుల విద్యాభివృద్ధికి చేయూతనివ్వడం అభినందనీయమని, ఇటువంటి సేవా కార్యక్రమాలు మరింత మందికి స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలతో చదువుకుని గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుక ఏర్పాటుకు సిద్ధం...

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరిష్**
**తొలి సమయం మహబూబాబాద్ ఆగస్టు 6**



ఆగస్టు 15వ తేదీన జరగబోయే భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఏర్పాట్లకు సిద్ధం చేసి ఘనంగా నిర్వహించాలని, సంబంధిత అధికారులకు కలెక్టర్ స్నేహ శబరిష్ సూచించారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో ఇన్చార్జి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు హౌసింగ్ పిడి పురుషోత్తం, జిల్లా రెవెన్యూ అధికారిని, నాగలక్ష్మి, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, సంబంధిత అన్ని విభాగాల అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రం, జిల్లాలో ప్రతి ప్రభుత్వ కార్యాలయాలలో జాతీయ జెండా ను ఆవిష్కరించి ఘనంగా కార్యక్రమాలను నిర్వహించాలని, జిల్లా కేంద్రంలో జరిగే కార్యక్రమంలో జెండా ఆవిష్కరణ, ప్రసంగం, వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాల పై స్టాల్స్, సాంస్కృతిక కార్యక్రమాలు, ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు, సానిటేషన్, పిఎ సిస్టం, స్టేజ్ డెకరేషన్స్, చైర్స్, తదితర అన్ని సౌకర్యాలను సంబంధిత విభాగాల సిబ్బంది ఏర్పాట్లు చేయాలని తెలిపారు, ప్రోటోకాల్ ప్రకారం అందరికీ ఆహ్వానం అందించాలని, వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని, ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు పరుస్తున్న వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాలపై శాఖల వారీగా సాధించిన పురోగతి పై ప్రసంగం కాపీలను సిద్ధం చేయాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. ఈ సమావేశంలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నితీష్ కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణమూర్తి, వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్, ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాసరావు, కలెక్టరేట్ పర్యవేక్షకులు పవన్ కుమార్, సూపర్డెంట్ రాజేష్, మున్సిపల్ కమిషనర్ వినోద్ కుమార్, స్థానిక తహసిల్దార్ రాజేశ్వర్, అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు

PUBLICATIONS AND PRINTERING BY VEMULA AYODHYA RAMULU, H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST: MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506101, TELTEL NO 12283, PHONE NUMBER 9000689544...